ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 28.05.2026 సమయం. 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశంలోనే అత్యుత్తమ మౌలిక వసతులు, సుస్థిర అభివృద్ధి ప్రమాణాలతో ఫ్యూచర్ సిటీని తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

2. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యమిస్తున్నారని మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.

3. రాష్ట్రవ్యాప్తంగా ముస్లింలు బక్రీదు పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా ఈద్గా మైదానాలు, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్నారు.

4. వచ్చే 24 గంటల్లో రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.

------------------------------

**ఫ్యూచర్ సిటీ**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టు పరిధిలో నిర్మాణంలో ఉన్న ఎఫ్‌సీడీఏ కార్యాలయం, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ పనులను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఈరోజు పరిశీలించారు. అత్యాధునిక సాంకేతికత,

అంతర్జాతీయ వసతులతో ఈ పనులను వేగంగా పూర్తి చేయాలని వారు అధికారులను ఆదేశించారు. దేశంలోనే అత్యుత్తమ మౌలిక వసతులు, సుస్థిర అభివృద్ధి ప్రమాణాలతో ఫ్యూచర్ సిటీని తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రులు స్పష్టం చేశారు. ఈ నగరం రాష్ట్ర భవిష్యత్తును మార్చబోతోందని ధీమా వ్యక్తం చేశారు.

**పీటీసీ - హైదరాబాద్**

--------------------------------

**ఇషాసింగ్**

మ్యూనిచ్‌లో జరుగుతున్న ISSF ప్రపంచ కప్-2026 షూటింగ్‌లో మహిళల 25 మీటర్ల పిస్టల్ ఫైనల్లో అసాధారణ ప్రతిభ కనబరిచిన ఇషా సింగ్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. హైదరాబాద్‌కు చెందిన ఇషా సింగ్ సాధించిన విజయం భారత షూటింగ్ క్రీడా చరిత్రలో చిరస్మరణీయ ఘట్టంగా నిలిచిపోతుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అంకితభావం, క్రమశిక్షణ మరియు పట్టుదలతో లక్షల మందికి ఆమె స్ఫూర్తిగా నిలుస్తున్నారని ప్రశంసించారు. ISSF ప్రపంచ కప్-2026 షూటింగ్‌లో మహిళల 25 మీటర్ల పిస్టల్ ఫైనల్లో 43 హిట్స్ సాధించి ఇషా సింగ్ ప్రపంచ రికార్డును నెలకొల్పారు.

**పీఎస్**

--------------------------------

**పీఎం కిసాన్ సమ్మాన్ నిధి**

ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా అందుతున్న ఆర్థిక సాయం వ్యవసాయ అవసరాలకు ఉపయోగపడుతోందని రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం పోశెట్టిపల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారు తోట శేఖర్ ఆకాశవాణితో చెప్పారు.

**బైట్ - తోట శేఖర్, లబ్ధిదారు**

**పిటిసి,రాజన్న సిరిసిల్ల జిల్లా**

--------------------------------

**రిజిస్ట్రేషన్లు**

రాష్ట్రంలో భూముల విలువలను వాస్తవ మార్కెట్ ధరలకు అనుగుణంగా క్రమబద్ధీకరించాలన్న రాష్ట్ర మంత్రివర్గ నిర్ణయంతో రిజిస్ట్రేషన్లకు భారీగా డిమాండ్ పెరిగింది. ఈ నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలను చేపట్టింది. ఈ మేరకు రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పనివేళలను ఈ నెల 29 నుంచి జూన్ 3వ వరకు ఉదయం 9:30 గంటల నుంచి రాత్రి 7:30 గంటల వరకు పొడిగిస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు.

**పీఎస్**

--------------------------------

**బీజేపీ యాత్ర**

రైతు గోస బిజెపి భరోసా యాత్ర నిర్మల్ జిల్లాలో కొనసాగుతోంది. జిల్లాలోని కడెం, ఖానాపూర్, మామడ, లక్ష్మణ చందా, సోన్ మండలాల్లో వరి పంటను బీజేపీ ప్రజా ప్రతినిధులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ శాసనసభా పక్ష నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్, బీజేపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

**పిటిసి నిర్మల్ జిల్లా**

--------------------------------

**సీతక్క-భద్రాచలం**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారని మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. దీనిలో భాగంగా భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారి ఆలయ పునర్నిర్మాణ పనుల కోసం 500 కోట్ల రూపాయల నిధులను ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. ఈ ఉదయం భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారి మంత్రి సీతక్క దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు

నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ధనసరి అనసూయ మాట్లాడుతూ.. మొదటి విడతగా 300 కోట్ల రూపాయల విలువైన పనులకు టెండర్ల ప్రక్రియను పూర్తి చేసి ఆలయ పునర్నిర్మాణ పనులను ప్రారంభిస్తామని మంత్రి వెల్లడించారు.

**బైట్ - మంత్రి ధనసరి అనసూయ సీతక్క**

**పీటీసీ- భద్రాద్రి కొత్తగూడెం**

---------------------------------

**బక్రీదు**

రాష్ట్రవ్యాప్తంగా ముస్లింలు బక్రీదు పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు. ఈద్గా మైదానాలు, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు బక్రీదు శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

**డెస్క్, నల్గొండ, సంగారెడ్డి**

------------------------------

**బక్రీదు జిల్లాలు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని బోడగుట్ట ఈద్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పాల్గొన్నారు.

యాదాద్రి భువనగిరి, జనగామ, రాజన్న సిరిసిల్ల, కరీనంగర్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో బక్రీదు వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆవును జాతీయ జంతువుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం మత పెద్దలు ప్లకార్డులు ప్రదర్శించారు.

బక్రీదు నేపథ్యంలో నిర్మల్ జిల్లాలోని నిర్మల్, భైంసా పట్టణాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

జగిత్యాల జిల్లా ధర్మపురిలో బక్రీద్ పర్వదినం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ధర్మపురి నియోజకవర్గంలోని మసీదులు, ఈద్గాల అభివృద్ధికి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు.

**పీటీసీలు, యాదాద్రి, భువనగిరి, నిర్మల్, సంగారెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, నాగర్ కర్నూల్, జగిత్యాల**

---------------------------------------

**బక్రీద్-వివేక్ వెంకటస్వామి**

మైనారిటీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గంలో నిర్వహించిన బక్రీద్ వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ చెన్నూరులోని మైనారిటీల సంక్షేమం కోసం అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.

**బైట్ - మంత్రి వివేక్ వెంకటస్వామి**

**పీటీసీ మంచిర్యాల జిల్లా**

-------------------------------

**Amrit Bharat**

దేశవ్యాప్తంగా రైల్వే స్టేషన్లను ఆధునీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమృత్ భారత్ పథకంలో అందులో భాగంగా ఖమ్మం జిల్లా మధిర రైల్వే స్టేషన్ ను ఎంపిక చేశారు. అమృత్ భారత్ పథకం కింద 100 కోట్ల రూపాయల నిధులతో రైల్వే స్టేషన్లో ప్రయాణికులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నారు. దీనిపై మధిరకు చెందిన బాల్లా తన అభిప్రాయాన్ని ఆకాశవాణితో పచుకున్నారు.

**Byte - బాల్లా, మధిర**

**PTC - khammam**

-----------------------------

**వనపర్తి - ధాన్యం**

అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళనకు గురి కావొద్దని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి హామీ ఇచ్చారు. తడిసిన ధాన్యాన్ని నేరుగా

పార్ బాయిల్డ్ మిల్లులకు తరలిస్తున్నామని తెలిపారు. హమాలి సమస్యను పరిష్కరించి వరి కొనుగోలు ప్రక్రియను 15 రోజులలో పూర్తి చేస్తామని భరోసా కల్పించారు.

**సౌండ్ బైట్ : ఆదర్శ్ సురభి, కలెక్టర్**

**పీటిసి, వనపర్తి జిల్లా**

----------------------------

**వాతావరణం**

వచ్చే 24 గంటల్లో రాష్ట్రంలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. వచ్చే 3 రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 1 నుంచి 3 డిగ్రీల సెల్సియస్ మేర పెరుగుతాయని తెలిపింది. రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశకంర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో అక్కడక్కడా వడగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. ఈ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. మిగిలిన జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది.

**పీఎస్**

------------------------------